# కాంగ్రెస్ 'ఆరు గ్యారంటీలు' నమ్మవద్దు






ఖానాపూర్‌లో మాట్లాడుతున్న బీఆర్ఎస్ రూరల్ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్, బాజిరెడ్డికి స్వాగతం పలుకుతున్న గ్రామస్తులు

- కాంగ్రెస్‌కు ఓటు వేస్తే సీఎం కుర్చీ కోసం ఆ పార్టీ నాయకుల కొట్లాట..
- కేసీఆర్ పాలనతోనే తెలంగాణ అభివృద్ధి
- బీఆర్ఎస్ రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్

నిజామాబాద్ రూరల్/ ఇందల్వాయి/ సిరికొండ/ ధర్పల్లి, నవంబర్ 27 : కాంగ్రెస్ నాయకులు మ్యానిఫెస్టోలో చేర్చి ప్రచారం చేస్తున్న ఆరు గ్యారంటీ హామీలను ఎట్టి పరిస్థితుల్లోనూ నమ్మవద్దని బీఆర్ఎస్ రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ అన్నారు. నగర శివారులోని ఖానాపూర్, ఇందల్వాయి మండలంలోని గన్నారం, ధర్పల్లి, సిరికొండ మండలకేంద్రంతోపాటు గడ్కోల్, తాళ్ల రామడుడు, హుస్సేన్‌నగర్, కొండూర్‌లో మాజీ ఎమ్మెల్సీ వీజీగౌడ్‌తో కలిసి సోమవారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ శ్రేణులు, మహిళలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి బాజిరెడ్డికి మంగళహారతులతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా బాజిరెడ్డి మాట్లాడుతూ.. పక్క రాష్ట్రమైన కర్ణాటకలో అమలుకు సాధ్యం కాని హామీలను ఇచ్చి అధికారం చేజిక్కించుకున్న కాంగ్రెస్ పార్టీ.. ఆరు నెలలు గడుస్తున్నా ఇంతవరకు వాటిని నెరవేర్చక వైఫల్యం చెందిందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కూడా గ్యారంటీ హామీలతో అధికారం చేజిక్కించుకునేందుకు ఇక్కడి కాంగ్రెస్ నాయకులు ఆరాటపడుతున్నారన్నారు. ఒకవేళ కాంగ్రెస్‌కు ఓటు వేస్తే సీఎం కుర్చీ కోసం ఆ పార్టీ నాయకులు కొట్లాడుకోవడానికే సమయం సరిపోతుందని, ప్రజా సంక్షేమాన్ని గాలికి వదిలేస్తారని అన్నారు. 50 ఏండ్లపాటు రాష్ట్రాన్ని పాలించిన కాంగ్రెస్ పార్టీ పేదల సంక్షేమ కోసం చేసింది శూన్యమన్నారు. తెలంగాణలో కేసీఆర్‌తోనే అభివృద్ధి సాధ్యమవుతుందని స్పష్టంచేశారు. హనుమాన్ ఆలయం లేని గ్రామం లేదని, తెలంగాణలో కేసీఆర్ పథకం అందని ఇల్లు లేదని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం ఎన్నో పథకాలను అమలుచేస్తున్నదన్నారు. సాగునీరు పుష్కలంగా ఉండడంతో రైతులకు గన్నారంలో 120 ఎకరాలకు 60 మెట్రిక్ టన్నుల ధాన్యం వచ్చిందని, రైతులకు ఇంతకన్నా ఏం కావాలని అన్నారు. ధర్పల్లిని మున్సిపల్ కార్పొరేషన్‌గా, రెవెన్యూ డివిజన్‌గా మారుస్తానని హామీఇచ్చారు. తనను మరోసారి ఆశీర్వదించి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. పలువురు యువకులు బీఆర్ఎస్‌లో చేరగా... వారికి బాజిరెడ్డి గులాబీ కండువాలు వేసి ఆహ్వానించారు. గన్నారంలో బాజిరెడ్డిని నాయకులు గజమాలతో సత్కరించారు. కార్తీకపౌర్ణమి సందర్భంగా గన్నారంలోనిర్వహించిన సత్యనారాయణ వ్రతంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. శివాలయంలో పూజలు చేశారు.

ఖానాపూర్‌లో బీఆర్ఎస్ నాయకులు సాలూగారి మోహన్, జగన్ యాదవ్, నాగేశ్వర్‌రావు, సాగర్, ముస్కె సంతోష్, బొల్లెంక గోపాల్‌రెడ్డి, సర్పంచులు అశోక్, శ్రీనివాస్‌రెడ్డి, సురేందర్‌రెడ్డి, నవీన్ పాల్గొన్నారు.

గన్నారంలో డీసీఎంఎస్ చైర్మన్ సాంబారి మోహన్, ఎంపీపీ రమేశ్‌నాయక్, జడ్పీటీసీ సుమనారవిరెడ్డి, వైస్ ఎంపీపీ భూసాని అంజయ్య, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు చిలువేరి గంగాదాస్, సొసైటీ చైర్మన్ చింతలపల్లి గోవర్ధన్ రెడ్డి, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు లోలం సత్యనారాయణ, ఎస్సీ సెల్ కన్వీనర్ పాశంకుమార్, గ్రామశాఖ అధ్యక్షుడు గంగాధర్ పాల్గొన్నారు.

ధర్పల్లిలో జడ్పీటీసీ బాజిరెడ్డి జగన్, ఎంపీపీ నల్ల సారిక, రైతుబంధు సమితి మండల కన్వీనర్ పీసు రాజ్‌పాల్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మహిపాల్ యాదవ్, మాజీ అధ్యక్షుడు నల్ల హన్మంత్‌రెడ్డి, సొసైటీ చైర్మన్ చెలిమెల చిన్నారెడ్డి, సర్పంచ్ పెద్దబాల్‌రాజ్ పాల్గొన్నారు. సిరికొండలో బీఆర్ఎస్ మండలఅధ్యక్షుడు శ్రీనివాస్, ఎంపీపీ సంగీతా రాజేందర్, జడ్పీటీసీ మాన్‌సింగ్, రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షురాలు మంజుల, గాండ్ల సతీశ్, ఆకుల తిరుమల్, సర్పంచులు దేవాగౌడ్, లక్ష్మి, నర్సయ్య, ధనం లక్ష్మి, తిరుపతి, ఎన్నం రాజారెడ్డి, నర్సారెడ్డి పాల్గొన్నారు.

## బాజిరెడ్డి, వీజీగౌడ్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిక



బాజిరెడ్డి, వీజీ గౌడ్‌తో పార్టీలో చేరిన నాయకులు

నిజామాబాద్ రూరల్, నవంబర్ 27 : మండలంలోని కొత్తపేట గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న తోమ్లానాయక్ తండా, బబ్బిచంద్‌నాయక్ తండాలకు చెందిన 80 మంది కాంగ్రెస్ నాయకులు రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్, మాజీ ఎమ్మెల్సీ వీజీ గౌడ్ సమక్షంలో సోమవారం బీఆర్ఎస్‌లో చేరారు. నిజామాబాద్‌లోని బాజిరెడ్డి గోవర్ధన్ నివాసంలో పార్టీలో చేరారు. వారికి బాజిరెడ్డి గులాబీ కండువాలు బీఆర్ఎస్‌లోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మధుకర్‌రావు, సర్పంచ్ ప్రవీణ్ గౌడ్, సొసైటీ చైర్మన్ పైసా స్వామి, శ్రీధర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆటో ఢీకొని విద్యార్థి మృతి

డిచ్‌పల్లి, నవంబర్ 27 : మండలంలోని ఘన్‌పూర్ గ్రామంలో ఉన్న మైనార్టీ గురుకుల పాఠశాలలో 5వ తరగతి చదువుతున్న విద్యార్థి సయ్యద్ హమీద్ (12) ఆటో ఢీకొని మృతిచెందాడు. ఎస్సై మహేశ్ తెలిపిన వివరాల ప్రకారం.. నిజామాబాద్ నగరం బాబన్‌సాబ్ పహాడ్ ప్రాంతానికి సయ్యద్ హమీద్ మైనార్టీ గురుకులంలో చదువుకుంటున్నాడు. ఆదివారం సాయంత్రం హమీద్ అమ్మమ్మ బేగం, చిన్నమ్మ హైమదీబేగం పాఠశాలకు వెళ్లడంతో.. పాఠశాల సమీపంలోని దర్గా వద్దకు వెళ్లి భోజనం చేశారు. అనంతరం హమీద్ అక్కడే ఆడుకుంటుండగా ఆటో ఢీకొట్టింది. తీవ్రగాయాలైన బాలుడిని నిజామాబాద్ ప్రభుత్వ దవాఖానకు తరలించగా చికిత్సపొందుతూ మృతిచెందాడు. తల్లి రిజ్వానాబేగం ఫిర్యాదు మేరకు ఆటోడ్రైవర్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

## సిమెంట్ బెంచీల వితరణ

డిచ్‌పల్లి, నవంబర్ 27 : మండలంలోని ధర్మారం(బీ) గ్రామంలో లక్ష్మి ఆగ్రో ఏజెన్సీస్ యజమాని అలపర్తి సాంబశివరావు 20 సిమెంట్ బెంచీలను వితరణ చేశారు. గ్రామాభివృద్ధి కమిటీ అభ్యర్థన మేరకు ప్రజల సౌకర్యం కోసం రోడ్డుకు ఇరువైపులా రూ. 50 వేల విలువ చేసే 20 బెంచీలను ఏర్పాటు చేయించినట్లు వీడీసీ చైర్మన్ తలారి సాయన్న తెలిపారు. కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ కొసరాజు రామకృష్ణ, వీడీసీ ప్రధానకార్యదర్శి గోరంట్ల రాజేశ్, ఉపాధ్యక్షులు సర్వరాజు, బుడిక నాగరాజు, సభ్యులు సాయిలు, మల్లేశ్, చీల భాస్కర్, కొమరెల్లి బాలరాజు, నర్సయ్య, కిశోర్, రాజకుమార్, సాగర్, గంగాధర్‌గౌడ్, యాదయ్య, గ్రామప్రజలు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ క్రీడాకారిణికి సన్మానం

మోపాల్ (ఖలీల్‌వాడి), నవంబర్ 27 : మోపాల్ మండలంలోని మంచిప్ప గ్రామానికి చెందిన ఎస్‌కే నేహా అంతర్జాతీయ గ్రాఫ్లింగ్ (కుస్తీ) చాంపియన్‌షిప్‌లో రజత పతకం సాధించింది. ఈనెల 17 నుంచి 19వ తేదీ వరకు రష్యా దేశంలో నిర్వహించిన కుస్తీపోటీల్లో నేహా ప్రతిభ కనబర్చి, ఈ పతకాన్ని కైవసం చేసుకున్నది. ఆమె ప్రస్తుతం డిగ్రీ మొదటి సంవత్సరం చదువుతున్నట్లు గ్రామస్తులు తెలిపారు. పతకం సాధించడంతో కుస్తీ సంఘం జిల్లా కార్యదర్శి నర్సింగ్‌రావు, కోచ్ దేవేందర్‌తోపాటు గ్రామస్తులు ఆమెను సోమవారం అభినందించారు.



ఎస్‌కే. నేహాను అభినందిస్తున్న గ్రామస్తులు

# బాజిరెడ్డికి మద్దతుగా ముమ్మర ప్రచారం



డిచ్‌పల్లి మండలం ఇస్లాంపురలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు



ధర్పల్లి మండలకేంద్రంలో..



జక్రాన్‌పల్లి మండలం బ్రాహ్మణ్‌పల్లిలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

ధర్పల్లి/ డిచ్‌పల్లి/ ఇందల్వాయి/జక్రాన్‌పల్లి, నవంబర్ 27 : రూరల్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసిన బీఆర్ఎస్ రూరల్ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు సోమవారం ముమ్మర ప్రచారం చేశారు. రూరల్ నియోజకవర్గంలోని వివిధ మండలాలు, గ్రామాల్లో ఇంటింటికీ పర్యటించి బాజిరెడ్డి గోవర్ధన్ చేపట్టిన అభివృద్ధి, రాష్ట్ర ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. బీఆర్ఎస్ ప్రకటించిన మ్యానిఫెస్టోను వివరిస్తూ కరపత్రాలను పంచారు.

ధర్పల్లి మండల కేంద్రంతో పాటు దుబ్బాక, మైలారం, సీతాయిపేట్, దమ్మన్నపేట్, హొన్నాజీపేట్ తదితర గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు ప్రచారం చేశారు. కారు గుర్తుకు ఓటు వేసి బాజిరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో రైతుబంధు సమితి జిల్లా సభ్యుడు, మండల కన్వీనర్ పీసు రాజ్‌పాల్‌రెడ్డి, మాదసు మధు, కోతి శేఖర్‌రెడ్డి, విక్రంరెడ్డి, సోమ శేఖర్‌రెడ్డి, సొసైటీ చైర్మన్ రాజేందర్‌రెడ్డి, హన్మంత్‌రెడ్డి, జీయర్ కిశోర్‌రెడ్డి, రంజిత్, సురేందర్‌గౌడ్, మాజిద్, నజీర్, సీతాయిపేట్‌లో భూమేశ్, శ్రీకాంత్, చంద్రకాంత్ పాల్గొన్నారు.

డిచ్‌పల్లి మండలకేంద్రంలోని ఘన్‌పూర్, ఇస్లాంపూర్‌లో బీఆర్ఎస్ మండల మాజీ అధ్యక్షుడు శక్కరికొండ కృష్ణ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ కుర్రి సవితా రామకృష్ణ, గ్రామశాఖ అధ్యక్షుడు గంగాధర్, సీనియర్ నాయకులు రాజు, షబ్బీర్, నడ్పల్లి ఉపసర్పంచ్ అజార్, అన్వర్, కో-ఆప్షన్ సభ్యుడు నయీం, ఇనాయత్‌అలీ, హురేషీ, మజార్ ఖురేషీ తదితరులు పాల్గొన్నారు.

ఇందల్వాయి మండలకేంద్రంతోపాటు నల్లవెల్లి, సిర్నాపల్లి, తిర్మన్‌పల్లి, మల్లాపూర్, ఎల్లారెడ్డిపల్లి గ్రామాల్లో సర్పంచుల ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. నల్లవెల్లిలో ఐడీసీఎంఎస్ చైర్మన్ సాంబారి మోహన్, మల్లాపూర్‌లో సర్పంచ్ లోలం సత్యనారాయణ, ఇందల్వాయిలో మైనార్టీలతో కలిసి సొసైటీ చైర్మన్ చింతలపల్లి గోవర్ధన్‌రెడ్డి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో ఎస్సీసెల్ కన్వీనర్ పాశంకుమార్, వైస్ ఎంపీపీ భూసాని అంజయ్య, నోముల విజయాలక్ష్మారెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు దాసు పాల్గొన్నారు.

జక్రాన్‌పల్లి మండలం బ్రాహ్మణ్‌పల్లిలో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. కారుగుర్తుకే ఓటు వేసి బాజిరెడ్డి గోవర్ధన్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ ప్రచారం చేశారు. కార్యక్రమంలో జడ్పీటీసీ తనూజా శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీపీ కుంచాల విమలారాజు, సర్పంచ్ లతా దేవరాజ్, ఎంపీటీసీ పోతే రాజు పాల్గొన్నారు.